## గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం 21 జనవరి 2025




## అర్హులైన ప్రతి ఒక్కరికి

# సంక్షేమ ఫలాలు

- –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- –పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ
- –అర్హులెవరు ఆందోళన పడవద్దు

సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, స్థానిక 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి



## ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 216 కిలోల గంజాయి దహనం

వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో సోమవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 216 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలొ ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టేజ్ బర్నింగ్ ప్లాంట్‌లో దహనం



# మున్సిపాలిటీ చట్టాలను అవహేళన చేస్తున్న వనపర్తి కమిషనర్




**వనపర్తి** : మున్సిపాలిటీ చట్టాలను వనపర్తి కమిషనర్ అవహేళన చేస్తున్నారని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు అన్నారు. సమావేశం మందిరంలోకి ఇతరులను పిలిపించి మాట్లాడించిన ప్రజావాణిలో ఎన్నిసార్లు విన్నవించుకున్నా మీరు చర్యలు తీర్చుకోవడం లేదు. ప్రజల సమస్యలు బయటకు తెలుస్తాయని పత్రికా, మీడియా విలేకరులను మున్సిపల్ సమావేశం జరిగే గదిలోకి నిషేధించిన ప్రభుత్వం కౌన్సిలర్ల భర్తలను, కుటుంబ సభ్యులను ఎలా అనుమతిస్తారు అని అన్నారు మున్సిపల్ సమావేశాలలో సభ్యులు అధికారులు తప్ప వేరేవారికి అవకాశం ఉండదు మున్సిపల్ సమావేశంలో కొందరు వ్యక్తులను అనుమతించి వారితో మాట్లాడించడం నేరం కాదా? గతంలో మున్సిపల్ సమావేశాలు జరుగుతున్న సమయంలో కౌన్సిలర్ల భర్తలను ఆమడ దూరంలోనే ఆపేసేవారు. కానీ ఇప్పుడు ఏకంగా కౌన్సిలర్ భర్తలను వారి కుటుంబ వ్యక్తులను అనుమతించి, వారితో తిట్ల పురాణాలు చేయించినదేవరు. ఈ సమావేశానికి బాధ్యులు ఎవరు. అసలు మున్సిపాలిటీ అనేది మురికిపాలిటీ చేసిన క్రమంలో ఈ సమావేశం చూస్తే ఏమని పేరు పెట్టాలో తెలియడం లేదంటున్నారు మేదావులు. వనపర్తి పట్టణానికి సేవలు అందించే మున్సిపాలిటీని , ఈ కౌన్సిల్ మొత్తంలో ఇష్టానుసారంగా ఉపయోగించే కూరగాయల మార్కెట్ లా తయారు చేస్తున్నది ఎవరు? కొందరి అవినీతి అరాచక అడ్డాగా మారుస్తున్నది ఎవరుఅనిఅన్నారు . జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని దీనికి బద్యులైన వారిని శిక్షించాలని, గత కొంతకాలంగా జరుగుతున్న అవినీతిని కూడా అరికట్టాలని వాటిపై విచారణ చేయాలని దానిపై సమగ్రంగా తగు సాక్షాలు అందిస్తామని అన్నారు

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు చుక్కలే




**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ పోలీసులు సీరియస్‌గా దృష్టిపెట్టారు. అమెరికా ఉన్న నిందితులను ఎలాగైనా ఇండియాకు రప్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా నిందితులు ఏదో ఒక రూపంలో తప్పించుకుంటు న్నారు. ఈ క్రమంలో సరికొత్త అస్త్రాన్ని ప్రయోగించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కేంద్ర హోంశాఖకు నివేదిక వెళ్లినట్టు సమాచారం.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిపైనే గడిచింది. తొలుత ఫోన్ ట్యాపింగ్ పై దృష్టి సారించారు పోలీసులు. ఈ క్రమంలో చాలామందిని అరెస్ట్ చేశారు. ఇప్పటికే పలువురు రిమాండ్‌లో ఉన్నారు. కేసు నమోదు తర్వాత అమెరికాకు వెళ్లిపోయారు కీలక నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు. వారిని రప్పించేందుకు పోలీసులు చేయని ప్రయత్నాలు లేవు. ఎప్పటికప్పుడు తిప్పుకొడుతూ వస్తున్నారు నిందితులు.పోలీసు వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు.. అమెరికాలో ఉన్న ఇద్దరు నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులపై ఎక్స్‌ట్రడిషన్ అస్త్రాన్ని ప్రయోగించాలని నిర్ణయించుకున్నారట పోలీసులు. కరుడు గట్టిన నేరస్తులను అప్పగించే విషయంలో భారత్–అమెరికా మధ్య ఉన్న ఒప్పందాన్ని తెరపై తెచ్చారు.ఈ క్రమంలో సీఐడీ ద్వారా కేంద్ర హోంశాఖకు నివేదిక సైతం ఇచ్చినట్టు తెలుస్తోంది. అక్కడి నుంచి విదేశాంగ శాఖ ద్వారా అమెరికాకు నివేదిక వెళ్లాల్సివుంది. అమెరికా ప్రభుత్వం దీన్ని పరిగణనలోకి తీసుకుంటే కచ్చితంగా ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితులు భారత్ రావడం ఖాయమన్నమాట.ఇద్దరు నిందితులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేశారు తెలంగాణ పోలీసులు. విదేశీ వ్యవహారాల శాఖ ద్వారా ఇంటర్ పోల్‌కు సమాచారం పంపించారు. దీనిపై నిందితులు విదేశీ వ్యవహారాల శాఖలో అప్పీల్ చేశారు. ఓ వైపు ఈ తతంగం జరుగుతుండగా నేరస్తుల అప్పగింత ఒప్పందాన్ని తెరపైకి తెచ్చారు పోలీసులు.నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులు అమెరికాలో అక్రమ వలసదారులుగా నివాసం ఉన్నారు. తమను రాజకీయ శరణార్ధిగా గుర్తించాలని మూడు నెలల కిందట ప్రభాకర్ రావు అమెరికా ప్రభుత్వానికి దరఖాస్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఆ అంశం అక్కడి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందిమంగళవారం నుంచి అమెరికాలో ట్రంప్ సర్కార్ అధికారంలోకి రానుంది. ఈ నేపథ్యంలో నిందితులు అప్పగింత సునాయాశమవుతుందని ఆలోచన చేస్తున్నారు పోలీసులు. ఈ వ్యవహారం వీలైనంత త్వరగా జరిగితే, నిందితులు చిక్కడం ఖాయమని అంటున్నారు. వాళ్లు వస్తే.. తెరవెనుక సూత్రధారులు ఎవరన్నది తేలిపోనుంది. ఆపై కేసుకు ఓ ముగింపు రానుంది.

# షార్ట్ సర్క్యూట్ మూడు షాపులు దగ్ధం

**-తక్షణం స్పందించిన టౌన్ si సీఐ, ఫైర్ సిబ్బంది**

**-4 గం.లు శ్రమించి మంటలను అదుపులోకి**

**-సమాచారం అందించి అదుపు చర్యల్లో కోరంపల్లీచంటి**



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర పట్టణంలో వజ్ర షోరూం పక్కన ఉన్నటువంటి పాత పంచర్ల షాపు దాని పక్కన ఉన్నటువంటి సైకిల్ పంక్చర్ల షాపు, రంజాన్ మొగల్బిర్యానీ పాయింట్ నందు ఫైర్ ఆక్సిడెంట్ అయి షాపులు అగ్నికి ఆహుతి అయ్యాయి. మంటలను అదుపు చేయడం కోసం రెండు ఫైర్ ఇంజన్లు అదుపు చేయడం కష్టంగా మారింది. విషయం తెలిసిన వెంటనే హుటాహుటీన మధిర టౌన్ ఎస్ఐ సంధ్య వారి సిబ్బందితో వచ్చి ప్రమాద తీవ్రత మధిర సిఐ మధు కి ఫోన్ ద్వారా తెలియజేయగా వెంటనే స్పందించిన ఆయన ఫైర్ సిబ్బందితో మాట్లాడి ప్రమాద తీవ్రత తెలుసుకొని అగ్ని మాపక సిబ్బంది తో కలిసి నాలుగు గంటల వరకు శ్రమించి మంటలను అదుపు లోకి తీసుకురావడం జరిగింది. మధిర పోలీసులు ఫైర్ సిబ్బంది ఎంతో శ్రమించి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదానికి సంబంధించి కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ %అత్బఎ% నాయకుడు కొరంపల్లి చంటి ప్రమాద సమాచారాన్ని పోలీసులకు,ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడం తో పాటు అక్కడే ఉండి మంటలను అదుపుచేసే చర్యల్లో పాల్గొన్నారు.

# జాయింట్ విల్ వేలంపాట వాయిదా



మధిర ప్రజా జ్యోతి

జాయింట్ విల్ వేలంపాటలో గందరగోళం. సోమవారం జాయింట్ వీల్ పాట వాయిదా వేస్తున్నట్లు ఈవో ప్రభాకర్ రావు తెలిపారు. డిపాజిట్ దారులు తక్కువగా ఉన్నందున, సిపిఎం శ్రేణులు జాయింట్ వీల్ పాటను తగ్గించాలని డిమాండ్ చేయటంతో కొంత గందరగోళంతో పాటను వాయిదా వేశారు. జాయింట్ వీల్ సగటు మానవుడు ఎక్కే విధంగా ఉండాలని కోరారు. దేవాలయం ఈవో కు సిపిఎం నాయకులు వినోదాన్ని వినోదంగా చూడాలని డబ్బు సంపాదించుకునేలా చూడొద్దని విజ్ఞప్తి చేశారు.

# యంగ్ ఇండియా కే బోలో యువత పెద్ద ఎత్తున పాల్గొనండి





**-జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ భవన్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా కే బోలో సీజన్-5వి కార్యక్రమంపై పత్రికా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నౌకరి దో - నిషా నహీలి అనే ప్రధాన నినాదంతో దేశ వ్యాప్తంగా నివసిస్తున్నట్లు తెలిపారు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న యువత వ్యతిరేక విధానాలను ఎండగట్టాలనే ప్రధాన ఉద్దేశ్యంతో బిజెపి పార్టీ 2014 లో దేశంలో అధికారంలోకి వచ్చేందుకు చేసిన ప్రధాన వాగ్దానం ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అనే హామీ, కానీ నేటి వరకు ఎలాంటి నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం ఈ హామీ అమలు చేయడంలో విఫలం చెందారు,దేశానికి వెన్నుముక అయినటువంటి యువత నేడు ఉద్యోగ,ఉపాధి కల్పన లేక మత్తు బారిన పడుతున్నారు అని అన్నారు. మత్తు బారిన పడిన యువత నేరాలకు పాల్పడి దేశంలో 60% యువకులు వివిధ కేసులలో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారు, వీటన్నిటిని బీజేపీ ప్రభుత్వానికి వ్యవహరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలే కారణం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు with IYC App లో యంగ్ ఇండియా కి బోలో సీజన్-5 లో తమ యొక్క అభిప్రాయం 1 (ఒక) నిమిషం వీడియో రూపంలో చక్కగా వివరించాలి, ఆ వీడియోను With IYC App లో అప్లోడ్ చేసిన తమ పేరు చిరునామా నమోదు చేసుకోవాలని తెలిపారు. తద్వారా మీ సందేశాన్ని పరిశీలించి బహుమతులతో పాటు యూత్ కాంగ్రెస్ స్పోక్స్ పర్సన్ గా నియమించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ యంగ్ ఇండియా కే బోలోలి కార్యక్రమం రాష్ట్ర స్థాయిలో, జాతియ స్థాయిలో ఎంపిక చేస్తారు అని అన్నారు, ఎవరైతే యువత సమస్యలు, కేంద్ర ప్రభుత్వం అవలంబించే యువజన వ్యతిరేక విధానాలపై చక్కటి సందేశం వీడియో రూపంలో తెలుపుతారో, వారికి రాష్ట్ర స్థాయిలో కాంపెటేషన్ కు ఆహ్వానం అందుతుంది అన్నారు, అలాగే రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారు జాతియ స్థాయిలో కాంపెటేషన్ ఎంపిక చేస్తారు అని అన్నారు.రాష్ట్ర స్థాయిలో బహుమతులు మొదటి బహుమతి- 10,000 రెండవ బహుమతి - 7500 మూడవ బహుమతి -5000 (మహిళలకు ప్రత్యేక బహుమతి)-7500 జాతీయ స్థాయిలో బహుమతులు మొదటి బహుమతి -50,000 రెండవ బహుమతి - 40,000 మూడవ బహుమతి -25,000 నాల్గవ స్థానంలో (మహిళలకు ప్రత్యేక బహుమతి) -40,000 ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జం గంగాధర్, జిల్లా జనరల్ సెక్రటరీ- క్రాంతి కుమార్,నెల్లూరి ఉపేందర్, ఖమ్మం నగర అధ్యక్షుడు- చిలుకపల్లి శ్రావన్ కుమార్, పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు- బానోత్ కిరణ్, వైరా నియోజకవర్గ అధ్యక్షుడు- గరిడేపల్లి కిషోర్ ఖమ్మం నగర ఉపాధ్యక్షుడు- అందే సైదన్ రావు పాలేరు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ- గుగులోత్ సురేష్ నేలకొండపల్లి మండల ఉపాధ్యక్షుడు- కోటేష్ రఘునాథపాలెం మండల అధ్యక్షుడు - ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని పేదలందరికీ వర్తింపజేయాలి.

**-సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ డిమాండ్**

**-జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.**

రఘునాథపాలెం ప్రజా జ్యోతి



రఘునాథపాలెం మండలానికి చెందిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా వర్తింపజేయాలని సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు సీపీఐ (ఎం) రఘునాథపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో వందలాదిమంది ప్రజలు ఈ పథకానికి దరఖాస్తులు చేసి ఉన్నారని వారన్నారు. కానీ పథకం అమలు తీరు వచ్చేసరికి నామమాత్రంగా లబ్ధిదారులందరినీ కుదించినట్టుగా కనబడుతుందన్నారు. గ్రామంలో భూమిలేని పేదలు అనేకమంది ఉంటే కేవలం గ్రామానికి 10 నుంచి 20, 30 మందిని మాత్రమే లబ్ధిదారులుగా లిస్టు ప్రకటించారని వారు తెలియజేశారు. ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా విలీనమైన గ్రామాల్లో నేటికీ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఉన్న వ్యవసాయ కూలీలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో పేదలకు వర్తించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింపచేయాలన్నారు. ఇప్పటికే పేదలకు ఉపాధి హామీ కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించే విధంగా ప్రజలందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించేందుకు చొరవ చూపాలని, లేనిపక్షంలో పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, నాయకులు షేక్ రహీం, అక్బర్, మైబు, షరీఫ్, యాకూబ్, లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల నిర్వహణపై సన్నాహక సమావేశం

**కల్లూరు జనవరి 20(ప్రజా జ్యోతి):**




మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 స్కీములకు సంబంధించిన గ్రామ సభలకు సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించినట్లు ఎంపీడీవో డి.చంద్రశేఖర్ అన్నారు. గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపికపై తీసుకోవాల్సిన విధి విధానాలను వివరించారు.మండలంలో 21, 22, 23 తేదీలలో రేషన్ కార్డు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ గృహాల పై అన్ని గ్రామ పంచాయతీ గ్రామసభల్లో అర్హులైన జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.అర్హుల జాబితాలో పేరు లేని వారు ఏ మాత్రం అధైర్య పడకుండా గ్రామసభలో మరల దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్,తాహసిల్దార్ పులి సాంబశివుడు,ఎం పి ఓ సురేష్ కుమార్,వ్యవసాయ అధికారిణి ఎం.రూప,ఏపీవో హేమమాలిని,ఐసిడిఎస్ ఎసిడిపిఓ,గ్రామ ప్రత్యేక అధికారులు,గ్రామ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మారెడ్డి వెంకట నర్సయ్యకు ఘన నివాళులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరం, బ్యాంక్ కాలనీ వాస్తవ్యులు, బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, మాజీ ఎంపీ, నామ నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి వెంకట నర్సయ్య ఇటీవల మరణించిన విషయం విధితమే కాగా ఆయన దశ దిన కర్మ సోమవారం నాడు ఖమ్మం లోని ఒక ప్రైవేట్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు తో పాటు వారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఆయన సతీమణి చిన్నమ్మ, వారి కుమారుడు భవ్యతేజ, నామ సోదరుడు నామ రామారావు వారి కుమారుడు సాయిరాం, సోదరులు సీతయ్య వారి కుమారుడు తరుణ్, కృష్ణయ్య, సోదరిమణులు ధనమ్మ వారి కుమారుడు శ్రీను,రవి మరో సోదరి తులసమ్మ వారి కుటుంబ సభ్యులుతో పాటు వెంకట నర్సయ్య ముగ్గురు కుమారులు... మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావులు వెంకట నర్సయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సినీ నటుడు తొట్టెంపూడి వేణు, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, కొండబాల కోటేశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, నల్లమల వేంకటేశ్వరరావు, మాజీ మహిళా కార్పొరేషన్ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల్ శ్రీను, డిసిసిబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొమ్మెర రామూర్తి, తాళ్లూరి జీవన్ కుమార్, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, కార్పోరేటర్లు కర్నాటి కృష్ణ, దండా జ్యోతి రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కల్లూరు మాజీ



జడ్పీటీసీ కట్టా అజయ్, ఎన్ రవి, మధిర బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్, కొఠారి రాఘవరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, బిక్కి కృష్ణప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, బిఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, చింతకాని మండల మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, వంకాయలపాటి లచ్చయ్య, మంకెన రమేష్, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, అశ్వారావుపేట మండలం నుండి కాసాని చంద్రమోహన్, మట్టూరి మోహన్, మాజీ ఎంపీపీ జల్లెపల్లి శ్రీరామ్ మూర్తి, చంద్రుగొండ మండలం నుండి సూర వెంకటేశ్వరరావు, వంకాయలపాటి బాబురావు, భూపతి రమేష్, కళ్లెం వెంకటేశ్వర్లు, ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మోరంపూడి ప్రసాద్ రావు, గోడ్డేటి మాధవరావు, తన్నీరు రవి, బత్తుల శ్రీను,చుంచు విజయ్, టిడిపి నాయకులు కొండబాల కరుణాకర్, పాలడుగు కృష్ణ ప్రసాద్, నాగార్జునపు శ్రీను, మల్లెం పాటి అప్పారావు, కర్నాటి అశ్వినీ, నలమల రంజిత్, రాజేశ్వరి, మోతుకూరి శ్రీను, సామినేని సతీష్, శేషగిరిరావు, వాకదాని కోటేశ్వరరావు, బిఆర్ఎస్ యువజన నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారుక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ప్రజావాణి దరఖాస్తుల కు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ముదిగొండ మండలంలో క్రొత్తగా నియమించబడిన రేషన్ డీలర్లకు కార్డుల విభజన చేయగా, తమకు సంబంధించిన కార్డులకు సంబంధించి రేషన్ బియ్యం దూరం వెళ్ళితీసుకోవడం జరుగుతున్నట్లు, దీంతో ఇబ్బందిగా ఉందని, రేషన్ కార్డుల సమవిభజనకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, మత్కేపల్లి నామారం కు చెందిన చిలక సైదులు, తనకు గల సర్వే నెం. 371, 383, 386/ఇ, 387/ఇ2, 388/ఇ2, 293/ఏ, 297 లోని భూమికి విలువ ధ్రువీకరణ పత్రం ఇవ్వగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు తగుచర్యకు ఆదేశించారు. వేంసూరు మండలం వేంసూరు గ్రామం నుండి బింగి సత్యనారాయణ, తనకు సర్వే నెం. 103/1/10 లో గల భూమిని రెవెన్యూ అధికారులు పొరపాటున మరొకరి పేరున నమోదుచేసి, పాస్ పుస్తకం జారీచేసారని, విచారించి న్యాయం చేయాలని కోరగా, కల్లూరు ఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక ప్రకాష్ నగర్ నుండి ఓదెల వనిత, తాను దివ్యా%శీ%గురాలినని, తనకు రేషన్ కార్డ్, పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లె నుండి పొట్రూ భారతమ్మ, తన కుమారులు తన 3 ఎకరాల భూమి తీసుకొని, తనను చూడకుండా గెంటి వేశారని, తన పొలం, తనకు ఇప్పించమని కోరగా, కల్లూరు ఆర్డీవో కు విచారించి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి ఎస్కె. రహీమ్, తాను పేదవాడినని, తనకు భార్య, ఇద్దరు పిల్లలు, కిరాయి ఇంటిలో అద్దె కట్టలేని పరిస్థితి ఉందని, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం కానీ ఇప్పించాలని కోరగా, నగరపాలక సంస్థ కమీషనర్ కు పరిశీలనకై ఫార్వార్డ్ చేశారు. కొనిజర్ల మండలం గోపవరం గ్రామం నుండి మార్కాపుడి సుమలత, తాను బి.టెక్. చదువుకొని, నిరుద్యోగిగా ఇంటి వద్ద ఉన్నట్లు, అవుట్ సోర్సింగ్ లో ఉపాధికై కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామం నుండి కొర్ర సీత, తనకు తల్లాడ మండలం గోపాల్ పేట లో గల సర్వే నెం. 241/ఈ/1 గల భూమిని ఆన్లైన్ లో ఎక్కించి, కొత్త పాస్ బుక్ మంజూరుకు కోరగా, అదనపు కలెక్టర్/ఆర్డీవో లకు తగుచర్యకై ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక చేయూత




కల్లూరు జనవరి 20(ప్రజా జ్యోతి):

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని శాంతి నగర్ కి చెందిన నిరుపేద విద్యార్థి తేళ్లపుట్ట ఉదయ్ కిరణ్ ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం కొమరం భీమ్ ఆశీఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల నందు చదువుచున్నాడు.అతని ఆర్థిక పరిస్థితి బాగలేక ఫీజు కట్టలేక తన దీన పరిస్థితిని స్ఫూర్టీ ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు దృష్టికి తీసుకెళ్లగా స్ఫూర్తీ ఫౌండేషన్ దాతలు వెంటనే స్పందించి ఆ విద్యార్థి చదువుకొరకు ఒక లక్షా నాలుగు వేల నాలుగు వందల రూపాయిలు చెక్ ను స్ఫూర్తీ ఫౌండేషన్ ప్రతినిధి సీతారత్న కుమారి చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులు రాంబాబు,ధనలక్ష్మి లకు అందించారు.విద్యార్థి తల్లిదండ్రులు స్ఫూర్తీఫౌండేషన్ ధాతలకు,ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి సహాయానికి ఋణపడి ఉంటామని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




మధిర ఆర్సి ప్రజా జ్యోతి

ముఖ్యమంత్రి సహాయ నిధిలి ద్వారా మధిర నియోజకవర్గానికి చెందిన రెండు గ్రామాలకు చెందిన ఇద్దరికీ 47వేల రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్ (%జవీ=ఖీ%) చెక్కులను పంపిణీ చేసిన మాజీ కేంద్ర మంత్రివర్యులు రేణుకా చౌదరి ముఖ్య అనుచరులు జవ్వాజి ఆనందరావు ఈ సందర్భంగా జవ్వాజి ఆనందరావు మాట్లాడతూ... భారతదేశంలో సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా పేదల ఆరోగ్యానికి అత్యదిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగత సంవత్సరం కాలంలో 700 కోట్ల రూపాయలు ఈ పథకం ద్వారా పేదలకు సహాయం చేశారని అన్నారు. సిఎం ఆర్ ఎఫ్ పథకం పేదలకు వరమని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న చికిత్స కోసం తమను సంప్రదిస్తే ఈ పథకం ద్వారా సహాయం చేస్తామని అన్నారు. సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా నిధుల విడుదలకు సహకరించిన లిమాజీ కేంద్ర మంత్రివర్యులు శ్రీమతి రేణుక చౌదరి ఎంపీ (%=వా%)కి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదములు జవ్వాజి ఆనందరావు తెలియజేశారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట





మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

మధిర రూరల్ సెక్షన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం చిలుకూరు, ఖమ్మంపాడు గ్రామములలో రైతులకు విద్యుత్ వినియోగించు సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, అదేవిధంగా మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని, వ్యవసాయ ట్రాన్స్ ఫారముల కాల పరిమితి పెరిగేలా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తెలియజేస్తూ పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సెక్షన్ ఏ ఈ ఎస్ మైథిలి, లైన్ ఇన్స్పెక్టర్ కృష్ణ లైన్మెన్ వెంకటేశ్వరావు, ఏఎల్ఎం నాగరాజు ,ప్రకాష్ రావు, నిడమానూరి నరసింహారావులతో పాటు రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి సేవ చేయటం ఆనందంగా ఉంది..

**-అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ..**




తల్లాడ, జనవరి 20 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలంలోని కొడవటిమెట్ట (రెడ్డిగూడెం) గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. బహుజన సేవాసమితి ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సుమారు 4వేలు విలువచేసే పుస్తకాలను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన గ్రామం కావడంతో గ్రామానికి సేవ చేయటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇదే పాఠశాలలో తాను కూడా చదువుకున్నానని, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాల అధిరోహించాలని సూచించారు. రానున్న రోజుల్లో కూడా పాఠశాలకు ఏమైనా అవసరాలు ఉంటే తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ బద్దం కోటిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాంపల్లి వీరయ్య, బహుజన సేవా సమితి తల్లాడ మండల అధ్యక్షులు బోణాసి శ్రీనివాసరావు, పొన్నం కృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు







**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ**
**-అర్హులెవరు ఆందోళన పడవద్దు**
**-సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, స్థానిక 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వే లో తీసుకుంటున్న సమాచారం, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటికి సంబంధించి దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్ ద్వారా పూర్తి పారదర్శకంగా సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు, విడతలుగా అర్హులైన ప్రతిఒక్కరికి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. వివిధ శాఖల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఇచ్చిన మైనింగ్ లీజులు, లే అవుట్ అనుమతులు, ఇటుకబట్టీల, మట్టి తోలకం, నాలా కన్వర్షన్ తదితర అనుమతుల క్రాస్ చెక్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో తమ పేరు లేదని, తమ వద్దకు సర్వే కు రాలేదని ఆందోళన వద్దని, ఇటువంటి వారు గ్రామ/వార్డు సభల్లో, ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేయాలని ఆయన అన్నారు. ఇట్టి దరఖాస్తుల పరిశీలన చేసి, అర్హులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. గ్రామ సభల్లో సర్వే ప్రకారం లబ్ధిదారుల ప్రాథమిక జాబితా ప్రదర్శించడం జరుగుతుందని, అభ్యంతరాల స్వీకరణ, మిస్ అయిన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వార్డ్ ఆఫీసర్ అర్చన, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

**-ఎన్నికలు నామినేషన్ నామినేష**

ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఎన్నికలు భాగంగా శేషగిరిరావు ప్యానెల్ గా సోమవారం ఖమ్మం, బొమ్మన సెంటర్ నందు నామినేషన్ వేయడం జరిగింది అధ్యక్షులుగా బండారు శేషగిరిరావు ,ప్రధాన కార్యదర్శిగా మర్రెల నాగేశ్వరరావు,కోశాధికారిగా భూక్యా బాలాజీ నామినేషన్ పత్రాలను ఎన్నికల కమిటీకిఅందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శేషగిరి రావు ఫైనల్ మాట్లాడుతూ.ఖమ్మం జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అభివృద్ధి పథంలోకి నడుపుటకు సంఘం కోస0 ఫోటోగ్రాఫర్ విజన్, సంక్షేమం, అభివృద్ధియే లక్ష్యంగా. మా యొక్క ఫ్యానాల్ని గెలిపించాలని సంఘ అభివృద్ధికి పాటు పడుతూ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ సభ్యులందరికీ అందుబాటులో ఉంటామని. ఈనెల తేదీ ఎన్నికలు. 28-01-2025 సాయంత్రం5 గ.ల తర్వాత ఎన్నికల ఫలితాలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రాష్ట్ర



నాయకులు జిల్లా నాయకులు, మండల పివిస్టీలు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు స్టూడియో మిక్సింగ్ యూనిట్ యజమానులు పాల్గొన్నారు

# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 216 కిలోల గంజాయి దహనం






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో సోమవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 216 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ అడ్మీన్ నరేష్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టెజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు. ఖమ్మం త్రీ టౌన్ , ఖమ్మం ఖానాపురం హావేలి,, వేంసూరు, వి.యం.బంజారా, వైరా , ఎర్రుపాలెం ,మధిర ,బోనకల్లు, కారేపల్లి, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 18 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డిసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కోడిగుడ్లు అందించలేము. ఏఐటీయూసీ




-కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలి. మల్లేష్

-మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట వంట కార్మికుల ధర్నా

-మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేత

పాలేరు జనవరి20 ప్రజా జ్యోతి

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కూసుమంచి మండల కమిటీ ఆధ్వర్యంలో, సోమవారం మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ ధర్నా చేపట్టారు. సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి కి అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ మాట్లాడుతూ మార్కెట్ ధరలకు అనుగుణంగా కోడి గుడ్ల ధరలు లేనందున విద్యార్థులకు కోడిగుడ్లు అందించలేమని మార్కెట్ లో రూ.8 రూపాయలకు లభిస్తుంటే ప్రభుత్వం కేవలం రూ.5 రూపాయలు చెల్లిస్తుందని అన్నారు. ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు. అదేవిధంగా గత తొమ్మిది నెలలుగా పెండింగ్ లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు సైతం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. వంట సందర్భంలో జరుగుతున్న ప్రమాదాలకు ప్రతి కార్మికురాలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించి రూ. 10 వేల రూపాయల వేతనాన్ని చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు నెల్లూరు కోటమ్మ, మండవ కృష్ణ కుమారి మండల కమిటి సభ్యులు నందిని, సుగుణ, రాణి, రాములమ్మ, దూది, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# టీసీసీ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన బిషప్ సుదర్శనం..

తల్లాడ, జనవరి 20 (ప్రజా జ్యోతి న్యూస్):



కల్లూరు రెవెన్యూ డివిజన్ టి సి సి సేవకులు సేవకురాల సదస్సు న్యాయ సలహాదారులు కె.దేవమందిరం గృహంలో సోమవారం నిర్వహించారు. పెనుబల్లి మండల సెక్రెటరీ డేవిడ్ పాల్ బాధ్యతలు తీసుకొని ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్ లో ముఖ్య ప్రసంగికులుగా తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం డి సుదర్శన్ దేవుని వాక్యము ప్రకటించి టి సి సి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో ముఖ్య సలహాదారులు దేవా మందిరం, రాష్ట్ర కన్వీనర్ నిరీక్షణ రావు, అద్దంకి వెంకటరత్నం, టి ఆనందరావు, కల్లూరు రెవెన్యూ డివిజన్ అధ్యక్షులు ఎం వెంకటేశ్వరావు, సత్తుపల్లి నియోజకవర్గం ప్రేయర్ సెల్ అధ్యక్షులు దేవరాజు, పెనుబల్లి మండల అధ్యక్షులు పేతురు, వేంసూరు మండల మహిళా అధ్యక్షురాలు కవితమ్మ, పెనుబల్లి మండలం మహిళా అధ్యక్షురాలు తెరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లపై అరాచక శక్తుల దాడులు అరికట్టాలి.

-హెచ్ఎం రాములపై దాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలి.

-ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి.

-టి.ఎస్.యు.టి.ఎఫ్ కూసుమంచి మండల కమిటీ డిమాండ్.



పాలేరు జనవరి20 ప్రజా జ్యోతి

పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులను అరికట్టాలని ఉపాధ్యాయ సంఘాల పిలుపుమేరకు టి.ఎస్.యు.టి.ఎఫ్ కూసుమంచి మండల శాఖ ఆధ్వర్యంలో మండలం లోని వివిధ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన్న కూసుమంచి మండల కమిటీ అధ్యక్షులు చిలకల.శ్రీనివాసరావు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు . రాములు పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరడం జరిగింది. ఇట్టి నిరసన కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి రాయల.వీరస్వామి, సీనియర్ సభ్యులు రేల.విక్రమ్ రెడ్డి, జుబేద,సంధ్యా రాణి సుజాత ఇంకా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 8 వ డివిజన్ ప్రజలకు ముఖ్యవిజ్ఞప్తి

కార్పొరేటర్ లకావత్ సైదులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఇందిరమ్మ ఇల్లు, రేషనకార్డు దరఖాస్తు స్వీకరణ కొరకు "డివిజన్ బహిరంగ సభలు" జరుగుట గురించి తెలియజేయుటమైనది.

మంగళవారం ఉదయం 11:00 గంటలకు వై యస్ ఆర్ నగర్ పాత డబల్ బెడ్రూమ్ దగ్గర ప్రజాప్రాయ సేకరణలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు,కొత్త రేషన్ కార్డు కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఒక ప్రత్యేక అధికారి,వార్డు ఆఫీసర్, మరో ఇద్దరు ఉద్యోగులతో పాటు స్థానికంగా ఆర్ పి లు పాల్గొననున్నారు. డివిజన్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనగలరు.

# ఏ ఒక్కరూ అధైర్య పడొద్దు

-కూసుమంచి మండల తాసిల్దార్ కరుణ శ్రీ



పాలేరు జనవరి 20 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తాసిల్దార్ కరుణశ్రీ తెలిపారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు ఇప్పటికే ఇంటింటికి తిరిగారని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రత్యేక యాప్ ద్వారా పారదర్శకంగా సర్వే నిర్వహించినట్లు తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో 41340 ఎకరాల భూమిని, 20824 మంది రైతులను రైతు భరోసా కు గుర్తించామని, సాగుకు యోగ్యం 330 ఎకరాల 33 గుంటల భూమిని గుర్తించామని తెలిపారు. రేషన్ కార్డుల విషయానికి వస్తే 148 మంది ప్రజాపాలన ద్వారా దరఖాస్తు, 2531 మంది మీ సేవ నుంచి దరఖాస్తు చేసుకున్న వారు ఉన్నారన్నారు. వీరందరి జాబితాను ఆయా పంచాయతీల బాధ్యులకు ఈరోజు అందజేయడం జరిగింది అని తెలిపారు. జనవరి 21 నుంచి 24 వరకు జరగనున్న గ్రామసభలలో దరఖాస్తుదారులు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఒకవేళ గ్రామసభలలో దరఖాస్తు చేయలేని వారు తాసిల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రజా పాలన కేంద్రాలను ఏర్పాటు చేశామని అక్కడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలా దరఖాస్తులను వెంటనే ఆన్లైన్ చేసి అర్హులను గుర్తిస్తామని తెలిపారు. గ్రామ సభలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా తాసిల్దార్ కోరారు.

## డిప్లమా ఫలితాలలో మిస్ట్ విద్యార్థుల ప్రతిభ.

సత్తుపల్లి జనవరి20 ప్రజా జ్యోతి.




మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా అటానమస్ కళాశాలలో గత డిసెంబర్ లో నిర్వహించిన పాలిటెక్నిక్ విద్యార్థుల మొదటి సెమిస్టర్ ఫలితాలలో మిస్ట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సివిల్ విభాగం నుండి తిప్పారథి రితికా సింధు 9.63, మోదుగు రవికుమార్ 9.5, కూరపాటి రాకేష్ 9.88, ఈసీఈ విభాగం నుండి శీలం హరిని 9.5, ఉబ్బనపల్లి ధనుష్ గోపి9.13, కమ్మ వరలక్ష్మి9.0, మారుపాకల అఖిల 9.0, పన్నీరు స్ఫూర్తి 9.0 ఉత్తమ జిపిఏ లను సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, డిప్లమా డీన్ ఎమ్ వి రామచంద్రరావు, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.

# ఫిబ్రవరి 7 నవెయ్యి గొంతులు -లక్ష డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

-ఎమ్మార్పీఎస్ మండల నూతన అధ్యక్షుడుగా సంగెపు రామకృష్ణ

-ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

కల్లూరు టౌన్ జనవరి20(ప్రజా జ్యోతి):

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఫుల్ బెంచ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును తక్షణం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంద కృష్ణమాదిగ ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో తలపెట్టిన వెయ్యి గొంతులు -లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. సోమవారం మండల అత్యవసర సమావేశం కల్లూరు శాంతి నగర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల నూతన అడహక్ కమిటీ అధ్యక్షునిగా సంగెపు రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాదక్ష్యులు ఇస్నేపల్లి అశోక్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సిల్లో ఉన్న 59 కులాలకు సమన్యాయం జరగడం కోసం 30 ఏళ్ళుగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటం చివరికి చేరుకుందని,ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎవ్వరికీ వ్యతిరేకం కాదని,డా.బి.అర్ అంబేడ్కర్ రాజ్యాంగం ప్రకారం కల్పించిన హక్కులు 59 కులాలకు జనాభా ప్రాతిపదికన సమానంగ అందాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణను సమాజంలో అన్ని వర్గాల ప్రజాస్వామిక వాదులు,ప్రజా సంఘాలు,కవులు,కళాకారులు, మేదావులు సమర్ధిస్తూ మద్దతు ఇస్తుంటే,కేవలం ఎస్సిలో ఉన్న ఒక సామాజిక వర్గం అడ్డు కోవడం,ఆ దిశగా మరో వ్యతిరేఖ ఉద్యమం చేపట్టడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు.ఫిబ్రవరి 7న తెలంగాణ రాష్ట్ర రాజదానిలో



మాదిగల అస్తిత్వాన్ని చాటే విధంగా,ప్రతి పల్లె నుంచి ఇంటికొక మాదిగ డప్పు ను చేతబట్టి హైదరాబాద్ చేరుకోవాలని,మంద కృష్ణ మాదిగ నాయకత్వానికి బాసటగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆదూరి కిరణ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు బొక్కా వేంకటేశ్వరరావు,నల్లగట్ల కోటేశ్వర రావు,చాట్ల రంజిత్,కొరకొప్పు ప్రసాద్,గొల్లమండల రాఘవులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఖమ్మంపాటి పుల్లారావు,కొండూరు కిరణ్ కుమార్,కొత్తపల్లి వెంకటేశ్వర్లు,ఖమ్మంపాటి రమేష్, ఎంఈఎఫ్ నాయకులు గుర్రాల సుదీర్,ఖమ్మంపాటి నాగేశ్వరరావు, యంగల పెంటయ్య,యంగల వెంకటేశ్వర్లు,ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు (అబ్బాయి), ఖమ్మంపాటి బాబురావు, బొల్లేపోగు జాన్సన్, ఖమ్మంపాటి శ్రీనివాసరావు, ఖమ్మంపాటి వీరస్వామి,గద్దల శ్రీరాములు,బోల్లేపోగు కృష్ణ,బుర్రి శ్రీనివాసరావు,కోలేటి శ్రీనివాసరావు, కంచపోగు కుటుంబరావు,రాయల సుందర్ రావు,బొల్లేపోగు పెద్ద రామకృష్ణ,కొత్తపల్లి ఏసు,వీరేంద్ర, ఖమ్మంపాటి అప్పలస్వామి,గద్దల వేంకటేశ్వర్లు,జొన్నలగడ్డ నవీన్, లక్ష్మణ్,శాంతి నగర్ కాలనీ పెద్దలు మరియు యూత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలి.

-ఉపాధి హామీ కూలికి వెళ్ళిన ప్రతి ఒక్కరికి

-ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయాలి.

-వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు డిమాండు.

పాలేరు జనవరి 20 ప్రజా జ్యోతి

రైతు కూలీలు వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలని ఉపాధి హామీ పనికి వెళ్ళిన ప్రతి ఒక్క సభ్యుడికి ఇంద్రమ్మ భరోసా ఆత్మ భరోసా ను అందజేసి ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 12 వేల రూపాయలను అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మారెడ్డి భవనంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల్లో భాగంగా ఉపాధి హామీ పనికి వెళ్ళిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపు చేస్తామని చెప్పి, నేడు ఉపాధి హామీ పనికి 20 రోజులు వెళ్లిన వారికి మాత్రం వర్తింప వర్తింప చేస్తానని చెప్పటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి హామీ పనికి వెళ్లిన ప్రతి ఒక్కరికి సంవత్సరానికి రూ.12 వేలు అందజేయాలని,ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనికి వెళ్లిన వారందరికీ రూ.12000, అందజేయాలని, అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎస్సీ, ఎస్టీలకు రూ .6 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారని ఇంతవరకు ఇవ్వలేదని ఆయన విమర్శించారు.సమావేశం అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్



కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు .అనంతరం తాహసిల్దార్ కరుణశ్రీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధి హామీ పనికి వెళ్లిన వారందరికీ వర్తింపచేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కర్ణబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిట్టూరి వెంకన్న, రైతుసంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజశేఖర్, సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి, మల్లెల సన్మతరావు, మూడు గన్య నాయక్, కందుల బాబు, వెంగళరావు, గోవిందరెడ్డి, నిమ్మల ఉప్పయ్య, నర్సిరెడ్డి, హరిలాల్, ఎస్.కె.బాబు డాక్టర్ బాబు, సైదులు, బాలయ్య, భిక్షంనాయక్ తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా తాళ్లూరి వెంకటేశ్వరరావు ఎన్నిక. మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆ సంఘం నూతన మండల కార్యదర్శిగా తాళ్లూరి వెంకటేశ్వరరావు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## గురుకులాలలో చేరండి భవిష్యత్తుకు బాటలు వేసుకోండి మట్టా.

సత్తుపల్లి జనవరి20 ప్రజా జ్యోతి.

గురుకులాలలో చేరి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యార్థులకు 5వ తరగతిలో చేరేందుకు2025-26 విద్యా సంవత్సరానికి గాను దరఖాస్తులు స్వీకరించేందుకు ఫిబ్రవరి1 చివరి తేదీ కావటంతో, 6వ తరగతిలో చేరేందుకు ఫిబ్రవరి ఒకటో తారీకు అవ్వటంతో కుప్పెనకుంట్ల గురుకుల ప్రిన్సిపాల్ దేవజ్యోతి,డాక్టర్ మట్టా తో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో అనేక సౌకర్యాలు ఏర్పాటు చేసిందని, ఎన్నో సదుపాయాలు ఉన్న గురుకులాల్లో సీటు సంపాదించుకొని విద్యావంతులు కావాలని, భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలు గురుకుల ఉపాధ్యాయులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు కొప్పుల నరేందర్ రెడ్డి, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, గణేష్, అజయ్ తదితరులు ఉన్నారు.



# కలెక్టర్ ఆదేశాల మేరకే పాస్ పుస్తకాల ఆన్ లైన్ ప్రక్రియ







**-తల్లాడ ఇంచార్జి తహశీసిల్దార్ వనజ..**

**తల్లాడ, జనవరి 20 (ప్రజా జ్యోతి న్యూస్):**

పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పిస్తానని అక్రమవాసులకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఆదివారం తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామంలో మీసేవ నిర్వాహకుడు నాగబాబును రైతుల ఫోటోలు,వేలిముద్రలు సేకరిస్తున్న మీసేవ నిర్వాహకుడు నాగబాబులు స్థానికులు పట్టుకున్నారు. సెలవు రోజైన ఆదివారం అధికారులు అనుమతి లేకుండా పినపాక గ్రామంలో ఓ ఇంట్లో నాగబాబు పాస్ పుస్తకాలు ఇప్పిస్తానని చెప్పి ఆన్లైన్ చేసేందుకు కొందరు రైతుల నుంచి అక్రమ వసూళ్లు పాల్పడుతున్నాడని ఆరోపణలు రావడంతో ఇంచార్జి తాసిల్దార్ వనజను వివరణ కోరగా.. ఇంచార్జి తహసిల్దార్ వనిజ వివరణ.. జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశానుసారం మీసేవ నిర్వాహకుడు నాగబాబును మరియు వీఆర్ఏ రమేష్ ను పినపాక గ్రామానికి ధరణి అప్లికేషన్ ఆన్లైన్ చేయు కొరకు పంపించడం జరిగింది.35 మంది రైతులు ఉండగా 15 ఎకరాల8 కుంటలు భూమి ఆన్లైన్ చేయుటకు గ్రామానికి మీసేవ నిర్వాహకుడు నాగబాబు వెళ్లడం జరిగింది. గతంలో ఇంచార్జి తాసిల్దార్ ఆఫీస్ నందు ఒకటి చేయగా ఆదివారం పినపాక గ్రామంలో మీసేవ నిర్వాహకుడు నాగబాబు 3 అప్లికేషన్ చేయడం జరిగింది. ధరణి అప్లికేషన్ సర్వర్ ప్రాబ్లం ఉండటం అప్లికేషన్ చేయలేకపోతున్నాం కాబట్టి జిల్లా కలెక్టర్ మీసేవ నిర్వాహకులను గ్రామాలకి పంపించి ధరణి అప్లికేషన్ చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాబట్టి ఆదివారం వర్కింగ్ డే కాకపోయినా అప్లికేషన్ చేయడానికి మీ సేవ నిర్వాకుడు ఆ గ్రామానికి వెళ్లడం జరిగింది. గతంలో మీ సేవ నిర్వాహకులచే అన్నారు గూడెం కొడవటిమెట్ట గ్రామానికి వెళ్లి ధరణి అప్లికేషన్ ఆన్లైన్ చేయడం జరిగింది. ఆన్లైన్ అప్లికేషన్ కొరకు మీసేవ రైతు రైతు చెల్లించవలసిన నగదు 1170 రూపాయలు మాత్రమే. తేలపుట్ట రాంబాయి(పినపాక గ్రామం వాసి) రైతు వివరణ..లి 35 మంది రైతులు 15 ఎకరాల ఎనిమిది కుంటలు భూమి అప్లికేషన్ చేయడానికి మీసేవ నిర్వాహకుడు నాగబాబు వీఆర్ఏ రమేష్ మా గ్రామానికి వచ్చి ఓ ఇంటి వద్ద ఆన్లైన్ చేస్తున్నారు. మేము అక్కడికి వెళ్లి ఆన్లైన్ 3 రైతులకు మాత్రమే ఆన్లైన్ అవ్వడం జరిగింది మిగతా 31 మంది సర్వర్ రాక వెను తిరిగి ఇంటికి వెళ్లడం జరిగింది. మీసేవ నిర్వాకుడు ప్రతి రైతు వద్ద 1170 రూపాయలు మాత్రమే ఆన్లైన్ అప్లికేషన్ కొరకు నగదు తీసుకోవడం జరిగింది. ఎక్కిరాల వెంకటేశ్వర్లు పినపాక గ్రామం వాసి రైతు వివరణ.. మీసేవ నిర్వాకుడు నాగబాబు రైతు వద్ద 10వేలు నగదును తీసుకున్నాడు అనేది అవాస్తము, ఆన్లైన్ అప్లికేషన్ చేస్తే కేవలం 1170 రూపాయలు మాత్రమే అని వారు తెలిపారు మేము కూడా అలాగే నగదును తీసుకుని వెళ్లామని, 35 మంది లబ్ధిదారులు ఉండగా వారిలో నలుగురు రైతులకు మాత్రమే ధరణి ఆన్లైన్ అప్లికేషన్ పూర్తయిందని మిగతా 31 మంది లబ్ధిదారులకు ఆన్లైన్ ప్రక్రియ చేయవలసిందిగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను తాసిల్దార్ వనిజను మాకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాం.

# గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి





**-నేటి నుంచి గ్రామ సభలు ప్రారంభం**
**-గ్రామ సభల నిర్వహణపై సన్నాహక సమావేశం**
**-కూసుమంచి మండల ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి**

**పాలేరు జనవరి 20 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచిమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 స్కీములకు సంబంధించిన గ్రామ సభలకు సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించినట్లు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపికపై తీసుకోవాల్సిన విధి విధానాలను వివరించారు.మండలంలో 21, 22, 23,24 తేదీలలో అనగా 21న ఉదయం 9: గంటలకు భగత్ వీడు, గట్టుసింగారం, కొత్తూరు, మునిగేపల్లి, నరసింహుల గూడెం, పెరిక సింగారం, 21న మధ్యాహ్నం 2: గంటలకు చౌటపల్లి, మల్లాయిగూడెం నేలపట్ల, తురకగూడెం, అలాగే అలాగే 22 న ఉదయం 9:30 నిమిషాలకు గొర్రెల పాడు తండా, జీళ్ళచెర్వు, కూసుమంచి, మల్లేపల్లి ముత్యాల గూడెం, నాయకన్ గూడెం, పాలేరు పోచారం, అలాగే 22న మధ్యాహ్నం రెండు గంటల నుంచి చేగొమ్మ, గైగోల్లపల్లి, లోక్య తండా, రాజుపేట, అలాగే 23న ఉదయం 9 గంటల 30 నిమిషాలకు అగ్రహారం, సంధ్య తండ, ఈశ్వర మాదారం, గంగ బండ తండా, జెకపల్లి, కేశవాపురం కిస్టాపురం, అలాగే 23న మధ్యాహ్నం 2 గంటల నుండి అజ్మీర హిరమన్ తండా, బోడియ తండ, ధర్మా తండా, జుజ్జులరావుపేట, కోక్య తండా, రాజుపేట బజార్, గురువాయిగూడెం, అలాగే 24న ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి జకెపల్లి ఎస్సీ కాలనీ, లాల్ సింగ్ తండా, లింగారం తండా, మంగళ్ తండా, ఎర్రగడ్డ తండా, రేషన్ కార్డు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ గృహాల పై అన్ని గ్రామ పంచాయతీ గ్రామసభల్లో అర్హులైన జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.అర్హుల జాబితాలో పేరు లేని వారు ఏ మాత్రం అధైర్య పడకుండా గ్రామసభలో మరల దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తాసిల్దార్ కరుణశ్రీ , ఎం పి ఓ రామచంద్ర రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి, గ్రామపంచాయతీలు స్పెషల్ ఆఫీసర్లు. పి అపర్ణ, బి. కోటేశ్వరరావు, టి. రంజిత్ రెడ్డి, పి. రత్నకుమారి, ఆర్. రియన్ హార్డ్ బొంకే, పి శేఖర్ బాబు, టి. అఖిల్, ఎండి విక్రమ్ అహ్మద్, కె అరుణ, టి .దేవేందర్, ఎండి అహ్మద్,ఏపీఓ అప్పారావుగ్రామ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు. కే. రవీందర్ జె. రవికుమార్, జి .వంశీకృష్ణ, టి. రవితేజ, పి ప్రియాంక, సిహెచ్ సౌమ్య, డి మానస, ఆర్. సాయిరామ్ ,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు. జి. కోటేశ్వరమ్మ, వి. వంశి రెడ్డి, బి. తిరుపతిరావు, పి. నాగరాజు, రాహుల్, ఎన్. వెంకటేశ్వర్లు, ఓ .రాజశేఖర్, డి జ్యోతి, పి. సతీష్, జె. చంటి, కె. ఉపేందర్, ఎస్. ఉపేందర్, బి. ప్రవీణ్, పి. కుశ, బి .ఇంద్ర ,కె. హరీష్, కె. రాజేష్, పి రవిశంకర్, ఎం. మాధవి, బి. సలీమా, షేక్ రఫీ, ఆర్. నాగరాజు, ఎన్. మధు, జే. అశోక్, ఎం భాగ్యలక్ష్మి ,వి. నాగమణి ,టి. అనిల్ కుమార్, ఎస్.కె ఇంతియాజ్, ఎన్. నాగమణి, సిహెచ్ నాగేశ్వరరావు, ఎం. దేవేందర్, ఎస్ కే యాకుబ్ పాషా, బి. రవి ,బి. హరీష్ , సుమలత, జి రాంబాబు, ముత్తారావు, కె. శ్రీను,బి. రమేష్, టి. ఏ లు రవి కాంత్, భవాని, హరినాయక్, నరేష్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వసంతరావు, చంద్రకళ మృతికి నివాళులర్పించిన మాట్టా.



**సత్తుపల్లి జనవరి20 ప్రజా జ్యోతి.**

వేంసూర్ మండల పరిధిలోని తాటాకుల గూడెం గ్రామానికి చెందిన అబ్బాదాసరి వసంతరావు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. అదేవిధంగా కుంచ పర్తి గ్రామంలో బీమాల చంద్రకళ మృతి చెందడంతో, విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సుఖ వ్యాధులపై అవగాహన ఐటీసీ కౌన్సిలర్ కుబేరుడు




**సత్తుపల్లి జనవరి20ప్రజా జ్యోతి.**

తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్ వారి ఆదేశాల ప్రకారం సుఖ వ్యాధులపై అవగాహన కల్పించాలని కోరగా, సోమవారం ఐటీసీ కౌన్సిలర్ కుబేరుడు ఆధ్వర్యంలో ఎల్ సి డి వెహికల్ ద్వారా హెచ్ఐవి సుఖ వ్యాధులపై సింగరేణి ఏరియా,బస్టాండ్ దగ్గర పనిచేస్తున్న వర్కర్లకు, లారీ డ్రైవర్లకు,యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వున్న సమాజంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, ఏ పని చేయాలన్నా ఆలోచించి, ఆచితూచి అడుగు వేయకపోతే సుఖ వ్యాధులు ప్రబలి జీవితాలు నాశనం అయ్యే అవకాశం ఉన్నదని అన్నారు. తాత్కాలిక సుఖాలకు, వ్యసనాలకు బానిసై,నిండు జీవితాన్ని కోల్పోవద్దని సుఖ వ్యాధులపై,ఎయిడ్స్ పై పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సురేష్,జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ వీణ, చిరంజీవి పాల్గొన్నారు.